# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 260 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 26 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608




## నేడు సీఎంతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

**కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం**

**చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం**

**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ..మిగతా 2లో

## కేన్-బేట్వా నదీ అనుసంధానం

**ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ**

2

# మాది పేదల ప్రభుత్వం

**పేదలకు అనుకూలంగా నిర్ణయాలు.. మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్**

**వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు**





**మెదక్ డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ..మిగతా 2లో

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

**బతికినన్న రోజులు అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్**

**వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు. 1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరా గాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని ..మిగతా 2లో



## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

**అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి**

**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేద్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.



## హామీలు అమలులో కాంగ్రెస్ విఫలం

**మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి**

**పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు ..మిగతా 2లో

# శ్రీతేజ్‌కు కుటుంబానికి 2 కోట్ల సాయం



**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్**

**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరఫున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని, ..మిగతా 2లో




# కేన్-బేట్వా నదీ అనుసంధానం

## ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

# నేడు సీఎంతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.



ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో బైక్ నడుపుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## ఓలా ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(ప్రధాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ సమీపంలో నూ ఓలా ఎలక్ట్రికల్ బైక్ షోరూం ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి యజమాని శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి నూతన ఎలక్ట్రికల్ బైక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్స్ మురళి దౌలు, సాయి శ్యామ్ రెడ్డి రిజ్వాన్,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు గోవిందు సతీష్ ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, రాముడు,వీరేష్ రాజు, రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఆధ్యాత్మిక, శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్న చింతకుంట, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం లో వివిధ ఆధ్యాత్మిక, శుభకార్యాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో బోగం భాస్కర్ స్వామి నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం పూజారి విజయ్ కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో, తదనంతరం టీచర్ కాంతయ్య కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆశీర్వదించారు.



# మాది పేదల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ



రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# హామీలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

మొదటి పేజీ తరువాయి...

కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్దాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.



## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి,డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం) కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలను సంప్రదించడంతో ఒక్కరొక్కరుగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేణ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండరాజునగర్ లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ఆంజనేయ భక్తులను ఆకర్షిస్తోంది. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విచ్చేసి ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.80 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డిని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, స్వాతి, పలమారి రాజు, విజయ్ కుమార్, రమేష్, వెంకట్ రెడ్డి, దర్శన్, శ్రావణ్ కుమార్, సుజాత, తులసి, సోని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై అన్నా వర్సిటీలో దారుణం

## విద్యార్థినిపై అత్యాచారం

**చెన్నై, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం):** చెన్నైలో అన్నా విశ్వ విద్యాలయం ఆవరణలో 19 ఏళ్ల విద్యార్థినిపై లైంగిక అత్యాచారం జరిగింది. ఆమె మిత్రునిపై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన మంగళవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత వెలుగులోకి వచ్చింది. పోలీస్ వర్గాల కథనం ప్రకారం, ఈ కేసు సందర్భంగా కొత్తూరుపురం నుంచి జ్ఞానశేఖరన్ (37) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. విశ్వవిద్యాలయం వెలుపల ఫుట్‌పాత్‌పై బిర్యానీ విక్రయిస్తుండే జ్ఞానశేఖరన్ నేరాన్ని ఒప్పుకున్నాడు. అతనికి ఇతర కేసుల్లో ప్రమేయం ఉన్నదా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు ఈ ఘటనను వీడియో తీసి, ఆ ఇద్దరినీ బ్లాక్‌మెయిల్ చేసినట్లు పోలీసులు తెలియజేశారు. మరొక నిందితుని పట్టివేతకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై దీనిపై స్పందిస్తూ, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. శాంతి భద్రతల 'దుస్థితి'పై డిఎంకె ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. ఎస్ఎఫ్ఐ, అఖిల భారత మహిళల సంక్షేమ సమాఖ్య సభ్యులు బుధవారం విశ్వవిద్యాలయం ఆవరణ వెలుపల నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# శ్రీతేజ్‌కు కుటుంబానికి 2 కోట్ల సాయం

మొదటి పేజీ తరువాయి...

బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడింది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, 'పుష్ప 2' నిర్మాతలు, దర్శకుడు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు.ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా? ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళ్తున్నారా? అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ-ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని, త్వరలోనే కలుస్తానని చెప్పారు.

# ఘనంగా వాజ్‌పాయ్ శత జయంతి వేడుకలు

### పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

కూకట్‌పల్లి,డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం) భారత మాజీ ప్రధాని, భారతరత్న, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి వేడుకల్లో భాగంగా కూకట్ పల్లీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి వాజపేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం కార్యాలయం ఎదుట నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తంలోనే ప్రాణం ఉందని రక్తదానం చేసి ప్రాణదాతలను అభినందించారు. ఈ నేపథ్యంలో అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదనం తెలుపుతూ ఇంత మంచి కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులను వారు అభినందిచి రక్తదానం చేసిన వారికి గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్చనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల



మహేందర్, డివిజన్ అధ్యక్షులు మరియు కూకట్ పల్లీ అసెంబ్లీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలు



కుమారుడు పి. కార్తీక్ రెడ్డితో కలసి కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి. చిత్రం లో రాజేంద్రనగర్ మాజీ కౌన్సిలర్ కె. సౌభాగ్య



ఎలోహీం ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్



బుద్వేల్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ కౌన్సిలర్‌లు కే ఎస్ దయానంద్, మహ్మద్ షరీఫ్ లు

బుద్వేల్, డిసెంబరు25 (ప్రభాత ఉదయం): ప్రతి క్రైస్తవ విశ్వాసీ తమ హృదయమనే ఇంట్లోకి యేసయ్యను చేర్చుకోవాలని, అప్పుడు జీవ గ్రంధములో వారి పేర్లు చేర్చబడతాయని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బుధవారం రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో క్రిస్మస్ ఆరాధనలు నిర్వహించారు. క్రిస్మస్ ఆరాధనలలో రెవరెండ్ పీహెచ్ జాన్ మోజెస్ మాట్లాడుతూ, ఏ ఇంట్లో యేసయ్యను చేర్చుకుం టారో ఆ ఇల్లు దేవుని ఇల్లుగా మారుతుందన్నారు. దేవుని ఇల్లుగా మారిన ఇండ్లలో, వారి జీవితాలలో ఎల్లప్పుడు సమృద్ధి, సంతోషం, ఆరోగ్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , మంత్రుల బృం దం, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పోరేటర్ పి.అర్చన జయప్రకాశ్ లతో పాటు అధికారుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ తో కలసి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి మోజెస్, సండే స్కూల్ టీచర్లు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభాతపతి మోజెస్ లతో పాటు ప్రభుత్వ ప్రతినిధిగా క్రిస్మస్ వేడుకలకు హాజరైన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ ను సంఘ సభ్యులు శాలువ, పూలమాలతో సన్మానించారు. అనంతరం అందరు క్రిస్మస్ విందులో పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకలకు హాజరైన వారందరికి ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ లు బహుకరించారు.

**ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి. :**

రాజేంద్రనగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ కె.సౌభాగ్య ఆధ్వర్యంలో బుధవారం శ్రీనగర్ లో గల మాజీ మం త్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె చేత క్రిస్మస్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి.కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియో జకవర్గం ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**బీజేపీ ఏ కులానికి, మతానికి వ్యతిరేకం కాదు : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

దుర్గానగర్‌లోని ఎలోహిమ్ ప్రార్థన మందిరంలో జరిగిన ప్రభుత్వ క్రిస్మస్ వేడుకలలో మైలార్దే వుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ఏ మతానికి, కులానికి వ్యతిరేకం కాదన్నారు. 2015 నుంచి ఎలోహిమ్ ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ తనకు బాగా తెలుసన్నారు. 2017లో క్రైస్తవులకు సమాధుల కోసం స్థలం కావాలంటే తన స్వంత ఖర్చుతో రెండెకరాల భూమిని షాబాద్ ప్రాంతంలో ఇప్పించడం జరిగిందన్నారు. తాను ఎల్లప్పుడు మీ అందరికి అందుబాటులో ఉంటానన్నారు. క్రిస్మస్ ఆరాధనలలో శివ రాంపల్లికి చెందిన పాస్టర్ బట్టు శ్రీకాంత్ బైబిల్ సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సీహెచ్ కస్తూరి ప్రసన్న, బ్రదర్ ఎలియాజర్ అభిషేక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ సహకారంతో..**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ చర్చీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతల్ మెట్ లోని బెదెస్తా మిషన్ గాస్పెల్ చర్చిలో రెవరెండ్ కె.నతానియేల్, అత్తాపూర్ రాక్ చర్చిలో రెవరెండ్ కె. సుందర్ పాల్, హైదర్ గూడ అగాఫే ప్రేయర్ టెంపుల్ లో పాస్టర్ సోమారం రాజ్ కుమార్, శాస్త్రీపురం కర్మేల్ ప్రార్థన మందిరంలో రెవరెండ్ థామస్ కురియన్ ఆనంద్ నగర్ లోని షాలేమ్ ప్రార్థన మందిరంలో పాస్టర్ సీహెచ్ దినకర్. సీహెచ్ లీనా కుమారిల ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**వివిధ చర్చీలలో...**

హైదర్ గూడ శివానగర్ లోని డోనాల్డ్ చర్చిలో బిషప్ మోజెస్ కుమార్, పీడీపీ చౌరస్తాలోని హాప్పీ హోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ లో రెవరెండ్ డాక్టర్ జి. విజయ భూషణం, రెవరెండ్ ప్యాట్రిక్, రాజేంద్రనగర్ లో పాస్టర్ జాన్ బైరోస్, పాస్టర్ ఆరుణ్ కుమార్, పాస్టర్ అబ్రహాం, బుద్వేల్ కోనేటి ప్రార్థన మందిరంలో సిస్టర్ ఎస్. యేసుమణి, మెథడిస్ట్ చర్చిలో రెవరెండ్ అశోక్, రెవరెండ్ నతానియేల్, రెవరెండ్ ప్రణీత్ బాబు, రెవరెండ్ గుంటి డానియేల్, ఉప్పరపల్లి హెూరేబు చర్చిలో రెవరెండ్ పి. స్వర్ణకుమార్, ఎర్రబోడలో పాస్టర్ మధు. అత్తాపూర్ లో రెవరెండ్ జేపీ పాల్, రెవరెండ్ సామ్యూల్ రాజు, రెవరెండ్ యేసురత్నం, శివరాంపల్లిలో పాస్టర్ ప్రమోద్, సిస్టర్ పద్మ ఇశ్రాయేల్, పాస్టర్ ప్రభాకర్, శాస్త్రీపురం లో రెవరెండ్ థామస్ కురియన్, కాటేదాన్ లో రెవరెండ్ జె. పాల్ దేవరాజ్, లక్ష్మీగూడలో రెవరెండ్ జాన్ వెస్లీ, బాబుల్ రెడ్డినగర్ లో రెవరెండ్ డి.ఆనంద్ పాల్ , మదుబన్ కాలనీలో రెవరెండ్ కె.విజయ్ కుమార్, ఉడం గడ్డలో సిస్టర్ పద్మ, పాస్టర్ కొర్నేలీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**బుద్వేల్ లో .....**

మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్ ఆధ్వర్యంలో బుద్వేల్ లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



బైబిల్ సందేశాలను వివరిస్తున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్



క్రిస్మస్ ఆరాధనలో పాల్గొన్న అత్తాపూర్ రాక్ చర్చ్ విశ్వాసులు



పాటలు పాడుతున్న మన్నా ఫుల్‌గ గాస్పెల్ చర్చ్ క్వయర్ బృందం



కేక్ కట్ చేస్తున్న మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి లు

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 25(ప్రభాత ఉ దయం) విద్యాశాఖలో సేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయడం విచారకరమని, వారి సమ్మెను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గద్వాలలో నిరవధిక సమ్మెచేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష తో 16వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమంలో భాగంగా వారు ఒంటి కాళ్లపై కూర్చొని తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దీక్ష శిభిరానికి చేరుకున్న గద్వాల ఎమ్మెల్యే వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉ ద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది ఉన్నారని, జిల్లాలో 455 మంది వివిధ స్థాయిలలో కాంట్రాక్టు పద్ధతిలో చేస్తున్నా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం అధికారులు ఉన్నతస్థాయి



అధికారులతో కలిసి మీ సమస్యలపై మాట్లాడటం జరుగుతుందన్నారు. 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కొంత ఇబ్బంది పరిస్థితి నెలకొందన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం స్పందించేలాగా కృషి చేస్తామని తెలిపారు. గద్వాల నియోజకవర్గం కే.జీ.బీ.వీ యు.ఆర్.ఎస్ పాఠశాలల్లో విద్యాబోధన కొనసాగకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎంఈఓ స్వామి మాట్లాడుతూ... సమ్మెకు కావలసిన ర్యాలీలు సోషల్ మీడియాను ఏ విధంగా ఉపయోగించాలో తెలియజేశారు. ఉద్యమాన్ని ఏ విధంగా చేయాలి రాజకీయ నాయకుల దృష్టిలో ఏవిధంగా పడాలి ,నాయకులకు , లీడర్లకు ఉద్యమ సంఘాల వాళ్ళకి ఏ విధంగా మీ సమస్యను తీసుకెళ్లి సమస్యను తీర్చే విధంగా సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, యుఅర్ఎస్ స్పెషల్ ఆఫీసర్ శేషన్న, సిఆర్టీలు . పీజీసీఆర్టీలు, నాన్ టీచింగ్ స్టాఫ్, జిల్లా అధ్యక్షుడు హుషనప్ప,జేఏసి ప్రధాన కార్యదర్శి గోపాల్ ,కేజీబీవీ మహిళా అధ్యక్షురాలు ఎస్పీ ప్రణీత , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .



ఆనంద్‌నగర్‌లోని షాలెం ప్రార్థన మందిరంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా నాయకురాలు లక్ష్మి రాజ్. చిత్రంలో సిస్టర్ సీ హెచ్ లీనా కుమారి



బుద్వేల్ బేతేస్థా మిషన్ గాస్పెల్ చర్చ్ లో కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ కె నతానియేల్, సిస్టర్ జయశ్రీ



చిన్నారులతో కలసి కేక్ కట్ చేస్తున్న అత్తాపూర్ క్రిస్టియన్ ఫెయిత్ సెంటర్ పాస్టర్ రెవరెండ్ జే పీ పాల్, సిస్టర్ సునీత లు



బుద్వేల్ మెథడిస్ట్ చర్చ్ లో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ అశోక్, రెవరెండ్ నతానియేల్, కమిటి సభ్యులు



ఆనంద్ నగర్ లోని షాలేమ్ ప్రార్థన మందిరం పాస్టరమ్మ సిస్టర్ సీ హెచ్ లీనా కుమారిని సన్మానిస్తున్న మహిళా నాయకురాలు లక్ష్మీ రాజ్



మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి

రాజేంద్రనగర్, డిసెంబర్ 25(ప్రభాస్ ఉదయం) భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత (వందవ) జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, నల్లింగ్ రమేష్ ,రాచూరి రాజశేఖర్, జయానంద్ రెడ్డి, కాకుళారం కృష్ణ ,పొట్ట హరి, రావుల జగన్, శేకర్, ముత్యం రెడ్డి, శ్రీశైలం ,బీటుకురి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



వృద్దులకు తన బార్య ప్రియాంకతో కలసి దుస్తులు పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త రగడంపల్లి శ్రావణ్



రోడ్లపైన ఉన్న వారికి ఆహార ప్యాకెట్లను పంపిణి చేస్తున్న రగడం పల్లి శ్రావణ్

## పేదలకు అనాధలకు సేవచేయడమే నిజమైన క్రిస్మస్ : రగడంపల్లి శ్రావణ్

బుద్వేల్,డిసెంబరు25(ప్రభాత ఉదయం): పేదలకు, అనాధలకు సేవ చేయడమే నిజమైన క్రిస్మస్ అని బుద్వేల్ కు చెందిన సామాజిక కార్యకర్త రగడంపల్లి శ్రావణ్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తన భార్య ప్రియాంకతో కలిసి రోడ్ల పక్కన ఉంటున్న వారికి ఆహారపు ప్యాకెట్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయం చేసే విధంగా ఉండాలన్నారు. పేదలు అనాధలను ఆదరించాలన్నారు. అదే యేసుప్రభు చెప్పిన నిజమైన బోధ అనే గుర్తు చేశారు.



హైదర్‌గూడలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

## హైదరూడలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలు

బుద్వేల్, డిసెంబరు25(ప్రభాత ఉదయం): మాజీ ప్రధానమంత్రి, భారత రత్న అటల్ బీహారీ వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా బుధవారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చౌరస్తాలో బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు షాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజ్ పేయి ప్రధానమంత్రిగా దేశానికి, బీజేపీ ముఖ్య నాయకులుగా బీజేపీ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్.మల్లారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్, నాయకులు రాచూరి రాజశేఖర్, ఎస్.జయానందరెడ్డి, నల్లింగ్ రమేశ్, కాకుళారం క్రిష్ణ. తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లిలోని నైట్ షెల్టర్ లో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న గ్రేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ఏ సదా లక్ష్మీ

## నైట్ షెల్టర్‌లో క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు25(ప్రభాత ఉదయం): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో గల నైట్ షెల్టర్ లో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. నైట్ షెల్టర్ లో ఉంటున్న వృద్ధులు, అనాథలతో కలిసి గ్రేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ఎ .సదాలక్ష్మి కేక్ కట్ చేసి భోజనాలను ఏర్పాటు చేశారు . అనంతరం వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదాలక్ష్మి మాట్లాడుతూ శివరాంపల్లి నైట్ సెంటర్లో ఇతర ప్రాంతాలకు చెందిన వారు, నగరానికి పనుల కోసం వచ్చిన వారు ఆశ్రయం పొందుతున్నారన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, కంపెనీల నిర్వాహకులు చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర వివరాల కోసం 98480 76471 నెంబర్ లో సంప్రదించాలన్నారు.



లక్ష్మీరాజ్‌ను సన్మానిస్తున్న ఆనంద్ నగర్‌లోని షాలెమ్ ప్రార్థన మందిరం సభ్యులు

## బుద్వేల్ రైల్వే స్టేషన్ ఆనంద్ నగర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బుద్వేల్, డిసెంబరు25(ప్రభాత ఉదయం): ఏసు క్రీస్తు ఆశీర్వాదంతో సమస్త లోకం సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మార్పిస్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు, బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు లక్ష్మి రాజ్ అన్నారు. క్రిష్టమస్ పండుగను పురస్కరించుకొని బుధవారం బుద్వేల్ రైల్వే స్టేషన్ ఆనంద్ నగర్ లోని షాలేము ప్రార్థన మందిరంలో జరిగిన క్రిష్టమస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏసు క్రీస్తు చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు లక్ష్మి రాజ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ సీ హెచ్ దినకర్, సిస్టర్ సీ హెచ్ లీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికను అందుకుంటున్న కవి వేమువందనం

## వనస్థలిపురంలో సీనియర్ సిటిజన్స్ సమావేశం

వనస్థలిపురం, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) వనస్థలిపురం సీనియర్ సిటిజన్స్ హాలులో జరిగింది. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా సమావేశంలో జడ్జి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనర్సయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీమధుసూధన రావు, విజయలక్ష్మి, ప్రతాప్ రెడ్డి, సాంబశివ రావు, మంగేష్కర్ శ్రీ రామనాధం తదితరులు అతిథులుగా హాజరయ్యారు.అంతకు ముందు రంగారెడ్డి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటలు, సాంస్కృతిక అంశాల పోటీలలో రాజేంద్రనగర్ సర్కిల్ నుండి విజేతలు బహుమతులు అందుకున్నారు. డాక్టర్ వేము వందనం( ఏకపాత్ర, పాటలలో ప్రథమ) రిటైర్డ్ ఏఎస్ఐ డి రమేష్ (రన్నింగ్ ప్రథమ) జి రాములు (క్యారమ్స్ ప్రథమ) అమర్ సింగ్ (క్యారమ్స్ ద్వితీయ) బహుమతులు అందుకున్నారు.



స్వర్గీయ గ్రామ మాజీ సర్పంచ్ మూలమల్ల జనార్ధనమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి

## మాజీ సర్పంచ్ జనార్ధనమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

కొత్తకోట, 25(ప్రభాత ఉదయం) మండలంలోని రామకృష్ణాపురం గ్రామం మాజీ సర్పంచ్ స్వర్గీయ మూలమల్ల జనార్ధనమ్మ కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె సమాధి వద్ద కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనార్ధనమ్మ పెద్ద కుమారుడు ఎం బాల్ రెడ్డి, రెండవ కుమారుడు, సి డి సి మాజీ చైర్మన్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మూలమల్ల శాంతమ్మ గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మూలముల కృష్ణవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## ఏసుప్రభు ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) ఏసుప్రభు ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని గద్వాల శాసనసభ్యులు మండల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా బుధవారం గద్వాల జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని పలు చర్చిలలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని పలు చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# శంషాబాద్ యంయంఆర్ గార్డెన్స్‌లో మన్నా చర్చ్ ఆద్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ ఆరాదనలో పాల్గొన్న విశ్వాసులు



కొరియోగ్రఫీలో పాల్గొన్న చిన్నారులకు సర్టిఫికెట్ లను అందచేసిన చర్చ్ పాస్టర్ రెవరెండ్ జల్లి ఏలీయా బాబు



బైబిల్ సందేశాలను అందచేస్తున్న శంషాబాద్ మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ జల్లి ఏలీయా బాబు

శంషాబాద్,డిసెంబరు25(ప్రభాత ఉదయం): శంషాబాద్ మన్నా చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చ్ పాస్టర్ రెవరెండ్ జల్లి ఏలియా బాబు ఆధ్వర్యంలో ఈ క్రిస్టమస్ వేడుకలు యం యం ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. వందలాదిగా ప్రజలు వచ్చి యేసు క్రీస్తుని ఆరాధించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జల్లి ఏలియా బాబు మాట్లాడుతు , యేసు ప్రభువు మానవునిగా ఈ లోకానికి రావటానికి గల కారణం తెలియజేసారు. లోకరక్షకుని వెంబడించమని బోధించారు. చిన్న పిల్లల చేసిన కొరియోగ్రఫీ ప్రజలను ఎంత గానో ఆకట్టుకుంది. సహోదరుడు రాజీవ్, సహోదరి స్పందన, సహోదరి మాధవి చర్చి క్వయర్ తో కలసి ఆరాధనలో నడిపించారు. సహోదరులు జోసెఫ్ రత్నాకర్ కార్యక్రమమును నడిపించగా, డాక్టర్ బెర్నార్డ్, సహోదరులు జాన్, జాయ్సన్, స్టెల్లా లు శుభాలు తెలియజేశారు. చిన్న పిల్లలకు సర్టిఫికెట్స్ అందించుటలో సహోదరి పూర్ణిమ, మనీష, కీర్తి ఎంతో అద్భుతముగా నడిపించారు.



మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

## మాజీ ప్రధాని వాజ్‌పాయ్ హాయంలో దేశం సమగ్ర అభివృద్ధి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) స్వర్గీయ మాజీ భారత ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ హాయంలో దేశం సమగ్రాభివృద్ధి జరిగిందని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాష్ట్ర యువమోర్చా మాజీ కార్యదర్శి బొక్క బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై శ్రీధర్, బాల్ రెడ్డి లు మాట్లాడుతూ... పరిస్థితులు మారుతున్నా వ్యక్తిత్వం చంపుకోని అటువంటి మహానేత వాజ్ పాయ్ అన్నారు .అవకాశం కోసం రంగులు మార్చక విలువలతో కూడిన రాజకీయం నడిపిన నాయకుడు అని కొనియాడారు. నేటి రోజులలో అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి శత్రువులు సైతం శభాష్ అనే అటువంటి అజాతశత్రువు. పదవి కోసం పాకులాడక ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలివేసిన భారతీయ జనతా పార్టీ శిఖర సమానుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా కోటి వందనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ పి మల్లేష్ యాదవ్ ,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మొంద్ర కొమురయ్య ,రంగారెడ్డి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ విట్టల్ ,ఎల్ వెంకటేష్, మల్లేష్ చారి, పవన్ కుమార్ సాగర్ ,కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ నాయక్, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోయిల్ సాగర్ గేటు విప్పుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు ఐదు విడతలుగా నీరు విడుదల చేస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్

### కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) దేవర కద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి బుధవారం ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో 5 విడతలుగా సాగునీటిని విడుదల చేస్తున్నామని, అందులో భాగంగా తొలివిడత గా నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నాగయ్య పల్లి గ్రామంలో ఇటీవల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి సతీమణి లక్ష్మీదేవమ్మ మృతి చెందడంతో నేడు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శించారు.



గంగా పూజ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



పాల్ బత్తుల - కీర్తీ పాల్ ల కుటుంబ సభ్యులు



రెవరెండ్ చార్లెస్ జాన్సన్ బత్తుల - మమత చార్లెస్ కుటుంబ సభ్యులు



రెవరెండ్ సామ్ పాల్ పిల్లి - షెర్రి సామ్ పాల్ కుటుంబ సభ్యులు

## భారత దేశంలో ఉన్న క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభ్హాంక్షలు

అమెరికా/ఆస్ట్రేలియా ప్రతినిది, డిసెంబరు25(ప్రభాత ఉదయం) : ఏసుప్రభు సర్వ లోకానికి దేవుడు అని అమెరికా కెన్సాస్ స్టేట్ లో దేవుని సేవ చేస్తున్న రెవరెండ్ చార్లెస్ జాన్సన్ బత్తుల, బ్రదర్ పాల్ బత్తుల, ఆస్ట్రేలియాలో దేవుని సేవ చేస్తున్న రెవరెండ్ సామ్ పాల్ పిల్లి లు అన్నారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని భారత దేశంలో ఉన్న క్రైస్తవ సోదరులకు, బంధువులకు, కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో దేవుడు మేలు చేయాలని ప్రార్థించారు. ప్రేమ, దయ, కరుణ ఏసు ప్రభువు బోధించిన బోధనలు అని గుర్తు చేశారు. వాటిని అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, సహోదరులు ఐక్యత కలిగి జీవించడం మంచిదన్నారు.

## అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు దుర్మరణం

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25 (ప్రభాత ఉదయం): యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు అస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.